
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
మృత్యువుపై
విజయం సాధించిన
13 ఏళ్ళ క్రీడామయూరి
జూలీహాంట్
14–20, ఆగష్టు, '87
రు. 2–75
H. NO. 8-78, GAUTHAM NAGAR,
P. O. BOWINPALLY,
SECUNDERABAD - (A. P.)

# రచయిత జవాబులు



ఆర్. వి. రవిప్రసాద్, విజయవాడ

ప్ర : రైటర్స్ పాఠకుల కోసం రాస్తారా? లేక సమకాలీన సమస్యలను విశ్లేషిస్తూ రాస్తారా?

జ : రెండు రకాల రచనలు వస్తున్నాయి. సమకాలీన సమస్యలను పాఠకులు చదివే రీతిలో రచనలు చేయటంలోనే రచయిత నేర్పు వ్యక్తం అవుతుంది.

సాయిని ఉమాదేవి, సత్తుపల్లి

ప్ర : రచయిత గొప్పవాడా? రచన గొప్పదా?

జ : రచయిత కొద్ది కాలం మాత్రమే జీవించి వుంటాడు. మంచి రచన చిరకాలం జీవించి ప్రజలను ప్రభావితం చేస్తుంది.

గరిగ నర్సయ్య,

ప్ర : ఈనాటినవలలు ప్రజలకు ఏ విధంగా వుపయోగపడుతున్నాయి?

జ : కనీసం కాలక్షేపానికి, మనసులోని బాధలు మరిచి అలరింపజేయటానికి, సమాజంలో ఎదురవుతున్న సమస్యలపై దృష్టి సారింప జేయటానికి. పాఠకుని మనసును రంజింప జేయడమే రచనల వుద్దేశం అని మామ్ అన్నాడు.

డి. మనోహర్, రాయగడ్ (ఒరిస్సా)

ప్ర : సందీప్ 8లక్షలు డిపాజిట్ చేస్తుంటే మానేజరు ఎందుకు ప్రశ్నించలేదు?

జ : దొంగ నోట్లని అనుమానం వుంటే తప్ప బాంకు మానేజర్లు సాధారణంగా డబ్బెక్కడిదని డిపాజిటర్లను ప్రశ్నించరు! అనుమానం వుంటే డిపాజిట్ చేసి చూడండి.

కె. అనిల్‌కుమార్, శింగపేట, నెల్లూరు

ప్ర : ప్రేమసాగర మథనం ఆసక్తికరంగా ఉత్సాహంగా వుంది.

జ : థాంక్యూ!

డి. ఉమాపతి, శింగనమల

ప్ర : జంటలను చిలకాగోరింకలంటారు.

జ : కవి సమయం (అంటారు అలాంటి వాటిని)

వి. బాలాజి, గొర్లగుండి, తిరుపతి

ప్ర : మీరు కాజహనిత గారడిగిన ఉత్తమ ప్రశ్నకిచ్చిన జవాబు బాగుంది. ఉత్తమ ప్రశ్నకే ఉత్తమ జవాబుంటుందా?

జ : ప్రశ్నని బట్టి జవాబు.

సయ్యద్ బొకారి, పత్తికొండ

ప్ర : మీ నవల చాలా ఆకర్షించినది. వెరీ ఫైన్.

జ : థాంక్యూ!

### ఉత్తమ ప్రశ్న

పి. వి. సుబ్బారాయుడు, హైదరాబాదు

ప్ర : సమాజాన్ని మార్చే శక్తి సాహిత్యానికున్నదా?

జ : తిక్కన, పాల్కురికి సోమనాథుడు, వేమన, గురజాడ, కృష్ణదేవరాయలు - సమాజాన్ని పురోగామి పథంలో నడిపించిన రచయితలలో కొందరు - ఒక సిరా చుక్క లక్ష మెదళ్ల కదలికకు కారణమవుతుంది.

జె. రాధ, ప్రొద్దుటూరు

ప్ర : నేటి నవలలు సంఘంపై మార్పు తెస్తున్నాయా?

జ : రచనల ప్రభావం సంఘం పైన సంఘం ప్రభావం రచనల పైన వుంటుంది - కొంతవరకు.

ఎం. బేబీ కళ్యాణి, బెండమూర్లంక

ప్ర : మీ పత్రిక నవల ఆణిముత్యం! తక్కువ వ్యవధిలో యిన్ని నవలలు రాశారంటే ఆశ్చర్యంగా వుంది. మీకు కరాటే వచ్చా?

జ : మృత్యు రవళి పుస్తకం కోసం కరాటే గురించి చాలా పుస్తకాలు చదివాను. కరాటే ప్రవీణులతో మాట్లాడాను!

ఎస్. అబ్దుల్ రఫి, కడప

ప్ర : మీ సీరియల్ వాస్తవానికి దగ్గరగా వుంది. పత్రిక కోసం ఎదురు చూస్తున్నాము.

జ : థాంక్యూ!

టి. శశిధరకుమార్, తిరువూరు

ప్ర : జిమ్మిక్స్‌తో నవలలు అమ్ముడయ్యేలా అతి తెలివి ప్రదర్శిస్తున్న రచయితలపై మీ అభిప్రాయం ఏమిటి?

జ : పై మెరుగులు ఎక్కువ కాలం నిలబడవు! తాత్కాలికానందం కల్గిస్తాయి.

పి. ఎ. సాయిప్రసాద్, కర్నూలు

ప్ర : విజయవంతమయిన మీ నవలలేమైనా వున్నాయా?

జ : నా నవలలన్నీ యింతవరకు పాఠకాదరణ పొందాయి.

గొడవర్తి హరిప్రసాదరాజు, బోధన్

ప్ర : సుశ్రుత నర్సింగ్‌హోంలో హీరోగా రవి పాత్రకు నిజ జీవితంలో మీ పాత్రకు ఏమయినా అవినాభావ సంబంధం వుందా?

జ : కొంతవరకు వున్నది.

భా. ఏడుకొండలు, నందివెలుగు

ప్ర : నేటి సమాజంలో వాస్తవిక విరుద్ధమైన థీమ్స్ వున్నవి. అందువలన రేపటి సమాజం ఏమవుతుంది?

జ : వేచి చూద్దాం.

పి. నాగరంజని, చిలకలూరిపేట

ప్ర : ప్రేమసాగర మథనం మమ్మల్నెంతో ఆకట్టుకుంది.

జ : థాంక్యూ!

బి. వి. శ్రీనివాసరావు, నందివెలుగు

ప్ర : రచనల వలన సమాజం ఉద్ధరించబడుతుందా?,

జ : ఒకోసారి. (అరుదుగా)

మాధవీస్వాతి, హైదరాబాద్

ప్ర : పట్టుదల లేని మనిషి తన అపజయానికి యితరులను నిందిస్తాడు.

జ : ఆడలేక మద్దెల వోడు అన్నట్లు.

ప్ర : కథల నుంచి జీవితాలు పుట్టుకొస్తాయా? లేక జీవితాల్లో నుంచి కథలు పుట్టుకొస్తాయా?

జ : వాస్తవం కల్పనకంటే అమోఘమన్న సూక్తి మీకు జవాబిస్తుంది. □

---

అకస్మాత్తుగా కోటి గుండె ధడదడ కొట్టుకోసాగింది. పక్కనున్న బస్‌లోని వెనక సీటులో దీప్ విలాసిని కూర్చుని ఏదో కబుర్లు చెప్పుకుంటున్నారు!

"మీకోసం నేను యిన్ని అవస్థలు పడుతుంటే మీరిద్దరూ తాపీగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారా! వుండండి! అబ్బాయిగారి పీక పిసికి అమ్మాయిగార్నట్టుకెళ్ళి నాగరాజు ముందుంచితే బహుమానం లకారాల్లోనే వుంటుంది" అనుకుంటూ హడావిడిగా సీటులోంచి లేచి అడ్డంగా నిలబడ్డ మనుష్యులను తొక్కుకుంటూ "ఆపండి" "ఆపండి" "బస్ ఆపండి" అంటూ ముందుకు తోసుకుపోసాగాడు.

మాటల్ని బట్టి అతను తెలుగు వాడని తెలుసుకున్న కండక్టర్ కొంచెం చులకనగా.

"రొంబహడావిడి సేస్తుండవ్! స్టాపు ఇల్లే!" అంటూ అరుస్తున్నా వినకుండా అతన్ని నెట్టుకుని వాకిట్లోంచి కిందకు దూకాడు కోటి. వెనక నుంచి వస్తున్న విక్కీ మోపెడ్ డ్రైవర్ మీద పడిపోయిన కోటి, మోపెడ్, మోపెడ్ డ్రైవరూ రోడ్డు కడ్డంగాపడి ట్రాఫిక్ జామ్ అయిపోయింది. మోపెడ్ డ్రైవరులేచి "యాందియ్యా! యాంది?" అంటూ కోపంగా కోటి దిశగా నడిచాడు. అతనివంక తిరిగి చూడకుండా విలాసిని దీప్ వున్న బస్ దిశగా పరిగెత్తాడు కోటి! కాని అప్పటికే ఆ బస్ కనుచూపుదూరం దాటి పోయింది!

(ఇంకా ఉంది)